శబరి శ్రీరామక్షేత్రంలో కల్యాణ వేదికపై ప్రత్యేకాలంకరణలో సీతారాములు



పాల్గొన్న భక్తులు



త్యాగరాజ మందిరంలో సీతారాముల కల్యాణం



తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో హనుమంతసేవ



జయ జయ రామ.. జానకిరామ

- వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం
- భారీగా తరలివచ్చిన భక్తజనం
- రామాలయాల్లో కోలాహలం

శ్రీరామనవమి పర్వదినాన్ని నగర ప్రజలు ఆదివారం అంగరంగ వైభవంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని పలు ఆలయాల్లో నేత్రపర్వంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య వేలాదిగా తరలివచ్చిన భక్తులు జయ జయ రామ.. జానకిరామ.. కరుణించయ్యా.. అంటూ వేడుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

నెల్లూరు(బృందావనం) : రంగనాయకులపేటలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా తల్పగిరి రంగనాథస్వామి, సీతాలక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్రుడికి ఉదయం తిరుమంజనం, పురాణ పఠనం గావించారు. అనంతరం సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఉభయకర్తలుగా పురుషోత్తమరావు వ్యవహరించారు. ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు

⇨ వేదాయపాళెంలోని త్యాగరాజస్వామి మందిరంలో ఉదయం తిరుమంజనం, సీతారామ కల్యాణం, శ్రీరామ పట్టాభిషేకం, సాయంత్రం ఊంజల్‌సేవ, రాత్రి గజవాహనసేవ నిర్వహించారు. ఎనమండ్ర చైతన్యకుమార్– వైష్ణవి దంపతులు పర్యవేక్షించారు.

⇨ మినీబైపాస్‌రోడ్డు వద్ద ఇస్కాన్ మందిరంలో బలరామ జగన్నాథ్ సుభద్రలకు పూజలు నిర్వహించారు. మందిర మేనేజర్ రాజశేఖర్‌దాస్ రామకథ ప్రవచనం చేశారు.

⇨ 47వ డివిజన్ కుక్కలగుంట సెంటర్‌లోని శ్రీకృష్ణ మందిరంలో ఆదివారం జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ సిటీ ఇన్‌చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. తొలుత స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు



ఆశీర్వచనాలు అందుకొంటున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

అందించారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకలను ప్రతిఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయకృష్ణారెడ్డి, స్థానిక నాయకులు వెంకటశేషయ్య ఆచారి, జెమిని శ్రీనివాసులు, శివపురం సురేష్, గోపి పాల్గొన్నారు.

⇨ నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాకర్స్‌కు తీర్థప్రసాదాలు అందజేశారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చింతల అమరేందర్‌రెడ్డి, పొన్నం రవిచంద్ర, కోశాధికారి జీకే గోపినాథ్, గౌరవాధ్యక్షుడు మేకల నరేంద్రరెడ్డి, రాఘవేంద్రశెట్టి, డీవీ సుబ్బరాజు, అంకిరెడ్డి, కేఎంకే రెడ్డి, సజ్జా ప్రసాద్, విజయమోహన్‌నాయుడు, సుబ్బరామిరెడ్డి, హరి, ప్రసాద్ పాల్గొన్నారు.

⇨ నవాబుపేటలోని కామిశెట్టి వారి మహాలక్ష్మమ్మ దేవస్థానంలో ప్రధానార్చకుడు పారా శ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా దూబగుంట శేషాద్రి– లక్ష్మి దంపతులు వ్యవహరించారు. ధర్మకర్త గాదంశెట్టి గోపాల్ పాల్గొన్నారు.

⇨ పాత పెద్దాస్పత్రి ఎదురుగా ఉన్న సంజీవరాయ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు ఎస్ఎస్ కుమార్‌సింగ్– టీనా దంపతులు పర్యవేక్షించారు.

⇨ జెండావీధి బొందిలి వీధిలోని హనుమాన్ మందిరంలో సీతారాముల కల్యాణం వేడుకగా నిర్వహించారు. మందిర ట్రస్ట్ చైర్మన్ ఎం.తరుణ్ సింగ్ ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి.



కోదండరాముని దేవస్థానంలో ఆనం విజయకుమార్‌రెడ్డి

ఎస్.కృష్ణసింగ్, బన్సీనాథ్‌సింగ్, ఆర్.భగవాన్‌సింగ్, ఆర్.శ్రీనివాస్‌సింగ్, ఎ.నాగేంద్రసింగ్ తదితరులు పాల్గొన్నారు.

⇨ 20వ డివిజన్ పెద్దబావి సెంటర్ వద్ద ఉన్న కోదండరామస్వామి దేవస్థానంలో జరిగిన వేడుకల్లో రూరల్ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి పాల్గొని, పూజలు నిర్వహించారు. అనంతరం పోతురాజు మల్లికార్జున, చంద్రశేఖర్, రమాదేవి, ఓబిలి రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీసునంద, కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్‌యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్‌రావు, బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ శ్యామ్‌సింగ్, పార్టీ నేతలు పాల్గొన్నారు.

⇨ 47వ డివిజన్‌లోని కోదండరామాలయంలో జరిగిన వేడుకల్లో సిటీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. నాయకులు శివగామి, గోపి, లక్ష్మి, ఇందిర, అశోక్, మీరా పాల్గొన్నారు.

⇨ నెల్లూరు(బారకాసు) : నగరంలోని గోమతినగర్‌లో ఉన్న సత్యసాయి మందిరం(సాయిహృదయ)లో సీతారాముని కల్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. తొలుత సీతాదేవి, కోదండరాముడిని విశేషాలంకారంతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సత్యసాయి సేవా సమితి గౌరవాధ్యక్షుడు మురళీకృష్ణ, మందిర కన్వీనర్ కొండా శేషగిరిరావు పర్యవేక్షించారు.



హనుమాన్ మందిరంలో..

⇨ నెల్లూరు సిటీ : రూరల్ మండలం నరసింహకొండపై కొలువైన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీరామనవమిని విశేషంగా నిర్వహించారు. ఈ క్రమంలో రామావతారం విగ్రహం వద్ద విశేష పూజలు జరిపారు. అర్చకుడు కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

⇨ నెల్లూరు(వీఆర్సీసెంటర్) : వెంకటేశ్వరపురంలోని పునరావాస కాలనీలో సీతారాముల దేవస్థానంలో కల్యాణోత్సవం నేత్రపర్వంగా జరిగింది. చిరంజీవి, చెన్నారాయుడు, నరసింహారావు, జయరామయ్య, పరమేశ్వరరావు, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

⇨ 53వ డివిజన్ గాంధీ గిరిజన కాలనీలో ఉన్న సీతారామస్వామి దేవాలయంలో కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. బాగి సుబ్బయ్య.– సుబ్బమ్మ, వెంకటరమణయ్య– ప్రియాంక, డీసీ వెంకయ్య– తిరుపాలమ్మ, వెంకటేష్– నాగలక్ష్మి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. జనార్దనరెడ్డి కాలనీలో ఉన్న రామాలయంలో శ్రీరామనవమిని వేడుకగా నిర్వహించారు.



పాత పెద్దాస్పత్రి వద్ద ఆంజనేయస్వామి ఆలయంలో..



నరసింహకొండపై..



పునరావాస కాలనీలోని రామాలయంలో..



సాయిహృదయ మందిరంలో సీతారాముల కల్యాణ వేడుక



నవాబుపేటలోని మహాలక్ష్మమ్మ దేవస్థానంలో..

క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



నెల్లూరు(బృందావనం) : స్టోన్‌హౌస్‌పేట మెయిన్‌రోడ్డులో రైస్ కాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని నగర డీఎస్పీ సింధుప్రియ ఆదివారం ప్రారంభించారు. రెండో పట్టణ సీఐ అన్వర్‌బాషా, అసోసియేషన్ అధ్యక్షుడు శేగు షణ్ముఖరావు, వివిధ వాణిజ్య సంఘాల, ఆర్యవైశ్య నేతలు గుర్రం సుధాకర్, పీవీ శేషారావు, ఎంపీ ఆంజనేయులు, భవనాసి సురేష్‌బాబు, దాసా లక్ష్మీనారాయణ, శేషయ్య, మంచికంటి శ్రీనివాసులు, జె.మోహన్‌రావు, పి.సుబ్బారావు, ఎస్.నాగేశ్వరరావు, జె.మురళి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతకు నివాళి



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : వైఎస్సార్‌సీపీ కార్యకర్త మొలకయ్య(75) వృద్ధాప్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పార్టీ సిటీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఐదో డివిజన్ పరిధిలోని సత్యనారాయణపురంలో ఆదివారం మొలకయ్య ఇంటికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

ఇదేమి చోద్యం



చిల్డ్రన్స్‌పార్కులో కుప్పలుగా పడి ఉన్న శానిటరీ న్యాప్‌కిన్స్

నెల్లూరు(బారకాసు) : రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో బాలికలకు శానిటరీ న్యాప్‌కిన్స్‌ను పంపిణీ చేస్తున్న విషయం విదితమే. అయితే వాటిని నగరంలోని చిల్డ్రన్స్‌పార్కులో కుప్పలు కుప్పలుగా పడేసి ఉన్నారు. వాస్తవంగా శానిటరీ ప్యాడ్స్ వినియోగ తేదీ ముగిసి ఉంటే వాటిని నాశనం చేసేందుకు ప్రత్యేక డస్ట్‌బిన్లు, యంత్రాలున్నాయి. అయితే వాటిని బహిరంగంగా చిల్డ్రన్స్‌పార్కులో పడేయడంపై ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని పలువురు విమర్శిస్తున్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వాకర్స్ కోరుతున్నారు.

క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల అందజేత



గెలుపొందిన జట్టుతో ఆనం విజయకుమార్‌రెడ్డి

నెల్లూరు సిటీ: బుజబుజనెల్లూరు సమీపాన పవన్ కాలనీలో 24 చాంపియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ మెగా లీగ్ – 2025 క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు వైఎస్సార్‌సీపీ రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి బహుమతులను ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో 29 డివిజన్ కార్పొరేటర్ సత్తార్, 24 చాంపియన్స్ ఆర్గనైజర్స్ షేక్ ఖదీర్, వాజిద్, ఫరూక్, రబ్బానీ, షేక్ ఫైరోజ్, మల్లి, ఆరిఫ్, సమీర్, రఫీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి చారిటీస్‌కు రూ.3 లక్షల విరాళం



చిన్నారులకు చెక్కును అందజేస్తున్న వీపీఆర్ దంపతులు

నెల్లూరు సిటీ : ప్రగతి చారిటీస్ సంస్థకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రూ.3 లక్షల విరాళాన్ని అందజేశారు. నగరంలోని మినీబైపాస్‌రోడ్డులో ఉన్న వీపీఆర్ నివాసంలో చారిటీస్ నిర్వాహకులకు ఆదివారం చెక్కును ఇచ్చారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రగతి చారిటీస్ సంస్థ ద్వారా నెల్లూరులో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు చదువు అందుతోందన్నారు. మెంటల్లీ డిజేబుల్డ్ చిన్నారుల బాగోగులు చూసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

నేత్రపర్వం.. సాయినాథుని నగరోత్సవం



వేడుకగా సాగుతున్న నగరోత్సవం (ఇన్‌సెట్లో) ప్రత్యేకాలంకరణలో బాబా

నెల్లూరు(బృందావనం) : శ్రీరామనవమి సందర్భంగా పద్మావతినగర్‌లోని సాయిదర్బార్ అద్దాల మందిరంలో ఆదివారం రాత్రి సాయినాథుడి దివ్యరథ నగరోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా మందిర మేనేజింగ్ ట్రస్టీ మధుసాయి ఆధ్వర్యంలో నగరోత్సవం వేడుకగా సాగింది. కాగా ఉదయం 6 గంటలకు సాయినాథునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు విశేషంగా నిర్వహించారు. ద్వారకామయిలో ఉదయం సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. రాత్రి సాయినామ సంకీర్తనలు, మంగళ వాయిద్యాలు, తీన్‌మార్ బ్యాండ్ మేళాలు, కేరళ సంప్రదాయ సింగారిమేళం, పండరి భజనలు, కోలాటాలు, బాణసంచా వెలుగులు, విద్యుద్దీపకాంతులతో సాయినాథుడి



ఉత్సవం వెంట వెళ్తున్న మహిళలు

నగరోత్సవం విశేషంగా జరిగింది. పద్మావతినగర్, బాలాజీనగర్, ఏసీనగర్ తదితర ప్రాంతాల మీదుగా నగరోత్సవం సాగింది. మందిర గౌరవ సలహాదారు పాబోలు రామసుబ్బయ్య పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

నెల్లూరు(బృందావనం) : సంతపేటలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం ధ్వజారోహణ, తిరుచ్చి ఉత్సవం గావించారు. రాత్రి ఆంజనేయస్వామి కమలం అలంకారంలో భక్తులను కటాక్షించారు. ఉభయకర్తలుగా చిన్నివిజయకుమార్, స్వయంపాకుల సాయిరాం, డీవీఎస్ గిరి వ్యవహరించారు.

బీజేపీ నేతల సంబరాలు

నెల్లూరురూరల్ : బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నేతలు నగరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి సీట్లు పంచిపెట్టారు. ముఖ్య అతిథిగా ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి హాజరై, పలు సూచనలు చేశారు. అదేవిధంగా రాజేంద్రనగర్‌లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌సింగ్ ఆధ్వర్యంలో 300 మంది బెంగాలీ స్వర్ణకారులు పార్టీలో చేరారు.



మూలాపేటలోని ఇరగాళమ్మ ఆలయం వద్ద బీజేపీ నేతలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిడతల రమేష్, ఏవీ రమణయ్య, జనార్దన్ యాదవ్, అల్లూరు నాగేంద్రసింగ్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కూటమి హామీలు గాలికి..



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని వైఎస్సార్‌సీపీ సిటీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. నగరంలోని వైఎస్సార్‌సీపీ సిటీ కార్యాలయంలో 53వ డివిజన్‌కు చెందిన 200 మంది వైఎస్సార్‌సీపీ నాయకులతో ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ఇన్‌చార్జిగా మండేటి వెంగళ్‌రెడ్డిని నియమించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులతో కలిసి పనిచేస్తానని వెంగళ్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు చంద్రబాబుపై ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఇప్పటికే ప్రజల్లో మార్పు వచ్చిందని, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తేనే మంచి జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ పటిష్టతకు ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నీలి రాఘవరావు, 11వ డివిజన్ ఇన్‌చార్జి వేలూరు మహేష్, నాయకులు బ్రహ్మారెడ్డి, నాగరాజు, విజయ, నిర్మల, వెంకటరమణమ్మ, తిరుపతయ్య, హజరత్తయ్య, ప్రసన్న పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై ఏఐవైఎఫ్ నిరసన

నెల్లూరు (వీఆర్సీసెంటర్) : వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఐ నాయకులు రామరాజు, షాన్‌వాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి మోదీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి ముస్లింలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. అయితే ఇప్పుడు ముస్లింలకు మేలు చేసేందుకే అంటూ వక్ఫ్ బోర్డు సవరణ చేపట్టుతూ, మరో వైపు ముస్లింలను దొంగలుగా, టెర్రరిస్టులుగా ప్రచారం చేస్తూ వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అయోధ్యలో 13 వేల ఎకరాలు, కేదారీనాథ్‌లో 300 కేజీల బంగారం మాయమైతే వాటిని పరిరక్షించలేని బీజేపీ వక్ఫ్ ఆస్తులను ఎలా రక్షిస్తుందని ప్రశ్నించారు. ముస్లింలకు అండగా ఉంటామని చెప్పిన చంద్రబాబు పవన్



గాంధీబొమ్మ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

కల్యాణ్‌తో కలిసి వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు పార్లమెంట్‌లో ఆమోదం తెలపడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రమణయ్య, ఏఐవైఎఫ్ నాయకులు గౌస్‌బాషా, మధు, సర్దార్, బాదుల్లా, రియాజ్, షబ్బీర్, వెంకటేశ్వర్లు, సాబ్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్యసేవలకు నేటి నుంచి బ్రేక్

- బకాయిల విడుదలకు సమ్మె బాట

నెల్లూరు(అర్బన్) : ఎన్టీఆర్ వైద్యసేవా పథకం బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో నెట్‌వర్క్ ఆస్పత్రి యాజమాన్యాలు సోమవారం నుంచి సమ్మె బాట పట్టనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గత శుక్రవారం జిల్లా కలెక్టరేట్ పరిపాలనాధికారి విజయకుమార్‌కు, ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కో–ఆర్డినేటర్ సుధీర్‌కుమార్‌కు సమ్మె నోటీసులు అందజేశారు. అయితే ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో జిల్లాలో ఆరోగ్య సేవలు నిలిపేసి సమ్మె చేయనున్నామని అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, అరవింద్ కిడ్నీ వైద్యశాల అధినేత డాక్టర్ నారాయణరావు తెలిపారు. కాగా జిల్లాకు సంబంధించి సుమారు 200 కోట్ల వరకు బకాయిలున్నాయి. దీంతో జిల్లాలో 28 ఆస్పత్రుల్లో సమ్మె కొనసాగనుంది.